క్లుప్తంగా

54 మందికి వైద్య పరీక్షలు



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

కడియం: మురమండలోని ఏఎంజీ నగర్ ప్రాథమిక పాఠశాల వద్ద కడియపులంక ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ శిబిరంలో డాక్టర్ ఎస్.జెస్సీసుప్రియ 54 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. జ్వరంతో ఉన్న ఇద్దరికి డెంగీ, మలేరియా పరీక్షలు చేయగా వారికి నెగటివ్‌గా వచ్చినట్లు చెప్పారు. శిబిరంలో వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి స్వామి జయంతి



వేడుకలలో పాల్గొన్న గోదావరి జోన్ ధర్మప్రచారక్ జగన్నాథరావు

రాజమహేంద్రవరం రూరల్: కాతేరు శ్రీదేవీనగర్ బీసీ కాలనీలో సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీధన్వంతరి స్వామి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ జగన్నాథరావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర ధర్మ ప్రచారకులు అందే మల్లేశ్వరరావు, బీజేపీ రాజమహేంద్రవారం కో- కన్వీనర్ యానాపు ఏసుబాబు, నాయీ బ్రాహ్మణ సేవా సంఘ ప్రతినిధులు బండారు అప్పారావు, బలగం కిరణ్, పెండ్యాల నాగబాబు, ఉప్పాడి సూరిబాబు, కొరిపాటి రామకృష్ణ, యానాపు మధు, తమరపు వీరబాబు, మల్లవరపు ఈశ్వరరావు, పాతర్లపల్లి సురేష్ పాల్గొన్నారు.

తనిఖీలు ముమ్మరం చేయాలి

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి శానిటేషన్ హెల్త్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు మరింత ఎక్కువగా తనిఖీలు నిర్వహించాలని పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులను కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శానిటేషన్ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్కర్ల హాజరును పెంచాలని, వంద శాతం హాజరు ఉండేలా చూడాలని లేకుంటే నగరంలో శానిటేషన్ కుంటుపడుతుందన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి తద్వారా కాలుష్యాన్ని తగ్గించడానికి కృషి చేయాలన్నారు. రోడ్ల మీద చెత్తను వేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఫాగింగ్, స్ప్రేయింగ్ షెడ్యూల్ తయారు చేసి ఆ ప్రకారం పనులు చేయించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆరోగ్య అధికారి డా.వినూత్న, శానిటరీ సూపర్ వైజరు ఐ.శ్రీనివాస్, కె.రామలింగారెడ్డి, సయ్యద్ ఖాసిం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా సివిల్ రైట్స్‌డే నిర్వహించాలి

ప్రకాశం నగర్ : జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రతి నెలా సివిల్ రైట్స్ డే నిర్వహించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆన్ పీవోఏ గొట్టిముక్కల అనంతరావు నూతన డీఆర్‌వో తామారాల సీతారామమూర్తిని కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కను అందించి అభినందనలు తెలిపారు.

నిబంధనలు పాటించాలి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్) : దీపావళి సామగ్రి విక్రయించే వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రాజమహేంద్రవరం సౌత్‌జోన్ డీఎస్పీ భవ్యకిషోర్ సూచించారు. మంగళవారం ఆమె టుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్థానిక మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన దీపావళి సామగ్రి షాపులను ఆయన తనిఖీ చేశారు. ఆమె వెంట టుటౌన్ ఎస్‌ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అక్రమ బాణసంచా సామగ్రి స్వాధీనం

రాజమహేంద్రవరం రూరల్: కాతేరు మల్లయ్యపేటలోని కిరాణాషాపులో అక్రమంగా నిల్వ ఉంచిన 19 రకాల దీపావళి సామగ్రిని స్వాధీనం చేసుకుని, మహిళను మంగళవారం అరెస్టు చేసినట్టు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై జుబేరా తెలిపారు. దీపావళి సామగ్రి విలువ రూ.52,500 ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

షూటింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రకాశం నగర్: ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ ఎట్ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన ఎస్. ఉమాభార్గవి పిస్టల్ షూటింగ్‌లో మొదటి స్థానం సాధించి బంగారు పతకం, రెండో స్థానంలో ఎస్.బిందు మాధురి రజత పతకం సాధించారని శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల పీడీ వై.సుధారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ పి.రాఘవ కుమారి ఇతర అధ్యాపక సిబ్బంది అభినందించారని చెప్పారు. చండీఘార్‌లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు.

మార్కెట్‌కు దీపావళి శోభ

- ఆకట్టుకుంటున్న వివిధ ఆకృతుల్లో ప్రమిదలు
- నూనె అవసరం లేని బ్యాటరీ, విద్యుద్దీపాల కొనుగోలుపై ఆసక్తి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): దీపావళి పండగ రోజు ఇళ్లంతా దీపాల కాంతులతో నింపేస్తాం. ఆ రోజు ఏ ఇంటి ముందు దీపాలు సమృద్ధిగా వెలుగుతాయో ఆ ఇంటి శ్రీమహాలక్ష్మీ ప్రవేశిస్తుందని పెద్దలు చెబుతుంటారు. అందుకే దీపావళి రోజు సాయంత్రం మహిళలు ఇంటి నిండా దీపాలు, కొవ్వత్తులు వెలిగించి మహాలక్ష్మికి పూజ చేసి స్వాగతం పలుకుతారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలుతూ వెలుగులు నింపే పండగ దీపావళి ఆశ్వీయుజమాస అమావాస్య రోజున వచ్చే ఈ పండగకు ఎంతో విశిష్టత ఉంది. అమావాస్య చీకట్లు తొలగిపోయేలా దీపమాలికల శోభ ప్రతి ఇంటా కనువిందు చేస్తుంది.

మట్టి ప్రమిదలే సంప్రదాయం

పూర్వం నుంచి మట్టి ప్రమిదల్లో ఒత్తులు, నూనె వేసి దీపాలు వెలిగించడం సంప్రదాయం, మట్టి ప్రమిదలకు మరిన్ని హంగులతో రంగులు అద్దిన దీపాలు మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి. సాదా ప్రమిదలతోపాటు వివిధ ఆకృతుల్లో మట్టి ప్రమిదలు లభిస్తున్నారు. నక్షత్ర దీపాలు, పంచయుఖ దీపాలు, దీపస్తంభాలు, ఆకాశ దీపాలు, చిమ్నీదీపాలు, పింగాణీ దీపాలు ఇలా పలు రకాల మోడల్స్‌లో దీప ప్రమిదలు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.



వివిధ ఆకృతులలో మట్టి ప్రమిదలు

నూనె లేకుండా వెలిగే దీపాలు

మారిన కాలానికి అనుగుణంగా నూనె లేకుండా వెలిగే దీపాలు మార్కెట్‌లో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. బ్యాటరీతో, కరెంట్‌తో అచ్చం నూనె దీపంలా వెలుగులు విరజిమ్మే దీపాలు ఎలక్ట్రిక్ షాపుల్లో విక్రయిస్తున్నారు. దీపాలు వెలిగించడానికి నూనె అవసరం లేకపోవడంతో పాటు గాలి వీస్తే ఆరిపోతుందన్న భయం లేదు. ప్రతి సంవత్సరం వాడుకునే సౌలభ్యం ఉండడంతో బ్యాటరీ, విద్యుత్ దీపాలు కొనుగోలు చేసేందుకు మహిళలు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో మహిళలను ఆకర్షించే మోడల్స్‌లో దీపాలను వ్యాపారులు విక్రయిస్తున్నారు.



వివిధ డిజైన్లలో మట్టి ప్రమిదలు

డిజైనర్ ప్రమిదలు, బ్యాటరీ క్యాండిల్స్

మట్టి ప్రమిదలను వివిధ డిజైన్లలో వివిధ రంగులతో చూడముచ్చటగా అలంకరించి విక్రయిస్తున్నారు. అలాగే కంపెనీలు తయారు చేసిన డిజైనర్ ప్రమిదలను కోల్‌కతా నుంచి దిగుమతి చేసుకుని వ్యాపారులు షాపుల్లో విక్రయిస్తున్నారు. వీటితో వివిధ రకాల దీపాల లైట్లు, డెకరేటివ్ లైట్లు వివిధ మోడల్స్‌లో అందుబాటులోకి వచ్చాయి. అలాగే విద్యుత్‌తో వెలిగే దీపాల సీరియల్ దండలు, ఆకర్షణీయమైన రూపాల్లో మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.





విద్యుత్, బ్యాటరీతో వెలిగే దీపాలు

మట్టి ప్రమిదలకు ఆదరణ



దీపావళి సందర్భంగా వివిద ఆకృతుల్లో మట్టి ప్రమిదలును విక్రయిస్తున్నాం. పండగకు వారం రోజుల ముందు నుంచి చాలా మంది కొనుగోలు చేస్తున్నారు. ప్రమిదలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది.
– బెజవాడ దుర్గాప్రసాద్, వ్యాపారి, రాజమహేంద్రవరం

వివిధ రకాల మోడళ్లలో...



నూనె లేకుండా విద్యుత్, బ్యాటరీతో వెలిగే దీపాలు అనేక మోడల్స్‌తో దీపాల సీరియల్ దండలు విక్రయిస్తున్నాం. మహిళలు ఎక్కువగా వీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇంటిని దీపాలతో సుందరంగా అలంకరించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి.
– అర్జున్, వ్యాపారి, రాజమహేంద్రవరం

ఆకట్టుకుంటున్న దీపాలు



విద్యుత్, బ్యాటరీతో వెలిగే దీపాలు చాలా బాగున్నాయి. వివిధ రకాల మోడల్స్‌లో లభ్యమవుతున్నాయి. ఇవి దీపావళి పండగకు ఒక కొత్త కళను తీసుకువస్తాయి. మట్టిప్రమిదలను సైతం సంప్రదాయంగా దీపావళికి వినియోగిస్తారు.
– నందిని, సీరియల్ నటి, రాజమహేంద్రవరం

మహిళా కళాశాలలో నేడు జాబ్ మేళా

కంబాలచెరువు: స్థానిక కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రఘుకుమారి తెలిపారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన ఫాక్స్, కెనాన్, యాపిల్ అసెంబ్లింగ్ యూనిట్, చిండర్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ కాంపోనెంట్స్, ప్రైమర్ ఇంజినీర్స్, టాటా ఎలక్ట్రానిక్స్ తదితర కంపెనీలు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నాయన్నారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న అన్ని గ్రూపుల విద్యార్థినులు, డిగ్రీ పూర్తి చేసిన వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. జాబ్ మేళాలో పాల్గొనే విద్యార్థినులు తప్పనిసరిగా తమ విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, విద్యార్హతల మార్కుల లిస్టులు, టీసీలతో ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు.

దీపావళి జ్ఞానజ్యోతి వెలుతులు ప్రతి ఇంట్లో వెలగాలి

కడియం: దీపావళి పండగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమహేంద్రవరం కమిటీ పొట్టిలంక గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనడానికి గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలన్నారు. అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక– రాజమండ్రి కమిటీ అధ్యక్షుడు శేఖర్ బాబు, సభ్యులు పి.ఎస్.ఎన్ మూర్తి, లక్ష్మీనారాయణ, విజయ్, లోహిత, గోవిందు, సూర్య కుమారి, సంధ్యారాణి, వేణు, మాధురి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

- జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు వినతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిలో విధి నిర్వహణలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జీజీహెచ్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమెకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సరాకుల సుధాకర్, కందుకూరి శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ఆస్పత్రిలో దళారుల బెడద తీవ్ర స్థాయిలో ఉందన్నారు. సదరమ్ ఇతర సేవల పేరుతో రోగులను మోసం చేసి డబ్బులు దండుకుంటున్నారన్నారు. వారి తీరును ప్రశ్నిస్తే తమపై దాడులకు దిగుతున్నారని ఆవేదన చెందారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామంటే ఆ వ్యక్తినే బ్లాక్‌మెయిల్ చేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. ఓపీ కౌంటర్ ఓపెన్‌గా ఉండడంతో అల్లరిమూకలు సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్‌లో సమర్థులైన సిబ్బందిని నియమించేలా పోలీసు ఉన్నతాధికారులకు విన్నవించాలని కోరారు. కాకినాడ, ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రుల తరహాలో ప్రత్యేక విజిటింగ్ అవర్స్ అమలు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్.దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, మణికంఠ, రమణ, కుసరాజు తదితరులు ఉన్నారు.



జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు గళం విప్పాలి

- ఓఎన్‌జీసీ ఎసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాంతానుదాస్

రాజమహేంద్రవరం రూరల్: అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు గళం విప్పాలని, సమాజ సమాన అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఓఎన్‌జీసీ రాజమహేంద్రవరం ఎసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎసెట్‌మేనేజర్ శాంతానుదాస్ అన్నారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2024లో భాగంగా స్థానిక ఏపీపీ రోడ్డు నుంచి ఓఎన్‌జీసీ బేస్ కాంప్లెక్స్ వరకూ మంగళవారం వాక్‌థాన్ నిర్వహించారు. ఓఎన్‌జీసీ ఉద్యోగులు, కలెక్టివ్‌లు, ఎస్‌పీఎఫ్ సిబ్బందితో కూడిన వాక్‌థాన్ కార్యక్రమాన్ని శాంతానుదాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి ముప్పుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, సత్యం వెల్లివిరిసే వాతావరణాన్ని పెంపొందించేందుకు ఈ వాక్‌థాన్ ఒక అడుగు అన్నారు. ఈ సంవత్సరం కీలకథీమ్ 'దేశం శ్రేయస్సులో సమగ్రత సంస్కృతి' సమగ్రత కేవలం ఒక పదం కాదు, ఇది సంపన్న దేశాలు నిర్మించే మూలాల స్వరం, సమగ్రత అనేది విలువలు లేదా నైతికత సమూహం కాదన్నారు. కానీ సమగ్రత అనేది మనం ఎలా ఉన్నాం, మనం ఎలా ఆలోచిస్తాం, ఎలా ప్రవర్తిస్తాం అనే వాటి మధ్యనే ఉంటుందన్నారు. ఓఎన్‌జీసి రాజమండ్రి ఎసెట్ తన కార్యాచరణ ప్రాంతాల చుట్టూ, లోపల అవినీతిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలను చేపట్టినట్టు శాంతానుదాస్ తెలిపారు. ఓఎన్‌జీసి కేజీబేసిన్ జనరల్ మేనేజర్ శర్వానంద్, ఓఎన్‌జీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



జెండా ఊపి వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న శాంతానుదాస్

నేడు విద్యుత్ అంతరాయం

రాజమహేంద్రవరం సిటీ: వార్షిక మరమ్మతుల నిమిత్తం బుధవారం నగరంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి శామ్యూల్ మంగళవారం తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి ఒంటి గంట వరకూ అగ్రహారం, లాక్ లైన్, చేపల మార్కెట్, వీఐపీ ఘాట్ పంప్ హౌస్, జంగాల వీధి, గొల్లపేట, ఇరిగేషన్ ఆఫీస్, సాయిప్రియాంక, క్వారీ కాలువ, ఎంప్లాయిస్ కాలనీ, జనార్దన స్వామి కాలనీ, కాటన్ పేట ఏరియాలలో సరఫరా ఉండదన్నారు.

ధరల భారం తగ్గించండి

ప్రకాశం నగర్: రాష్ట్రంలో సమాజానికి చెడు కలిగించే మద్యం ధరలు తగ్గించామని గొప్పలు చెప్పుకొని ప్రభుత్వం పేదలపై ధరలు భారం తగ్గించి, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ హితావు పలికారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జిల్లా అధ్యక్షుడు తాటిపాక మధు అధ్యక్షతన మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని మద్యం ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారని, గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు అధికార పార్టీ నాయకులే అమ్మడం ఏమిటని వారు ప్రశ్నించారు. పేదలపై భారాలు మోపుతూ ఆర్థికంగా చితికిపోయేలా చేయడం మంచిది కాదన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువులు రోజు రోజుకి పెరుగుతున్నా వాటిని అదుపు చేయలేకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యం కారణమని, వెంటనే ధరలు తగ్గించి పేదలకు ధరలు అందుబాటులో ఉండేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 4న సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీలు అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి కొండల రావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ఈవీఎం గోడౌన్ తనిఖీ

రాజమహేంద్రవరం సిటీ: కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం ఈవీఎం గొడవ తనిఖీ చేసినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం నగరంలో స్థానిక ఎఫ్‌సీఐ గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎం కేంద్రాన్ని ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్‌తో కలిసి ఆమె తనిఖీ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వివరాలను, సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్ పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు

ప్రకాశం నగర్: ఇటీవల కాకినాడలోని ఆర్ఎస్ఎఫ్ఐ నిర్వహించిన జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో దానవాయిపేట పార్కుకు చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటారు. ఇన్‌లైన్ బాలికాల విభాగంలో ఐదుగురు , ఇన్‌లైన్ బాలురు విభాగంలో ఏడుగురు, క్వాడ్ విభాగంలో ముగ్గురు క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. క్రీడాకారులను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కమిషనర్ కేతన్ కార్గ్ అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని అకాంక్షించారు.

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక కోటిలింగాలపేటలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గాజులపల్లి సత్యవతిని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై అప్పలరాజు మంగళవారం అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి తొమ్మిది 180 ఎంఎల్ మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

10 లీటర్ల సారాతో ఒకరి అరెస్టు

స్థానిక సోమాలమ్మగుడి ప్రాంతంలో సారా విక్రయిస్తున్న పితాని శ్రీనివాస్‌ను వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై జి.సతీష్ మంగళవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

అవినీతి రహిత దేశమే మన లక్ష్యం



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బ్యాంకు మేనేజర్ సుభాష్, ఉపాధ్యాయులు

కడియం: అవినీతి రహిత భారతదేశం మన లక్ష్యం కావాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ ఆర్.సుభాష్ అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా స్థానిక ఏవీఆర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి సూచికలో మన దేశం 96వ స్థానంలో ఉందని, అవినీతి రహిత భారత దేశంగా తయారు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పి.శ్రీవెంకటదుర్గ, జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో ఎ.సంతోషిణి, రమ్యశ్రీ, జాహ్నవి నిఖిత, ప్రణవి విజేతలు కాగా, వ్యాసరచనలో ఇంటర్ విద్యార్థినులు ఎం.మహేశ్వరి, నవ్య, మణిశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ పోటీల్లో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు నవంబర్ ఒకటిన బహుమతులు అందజేస్తామని సుభాష్ అన్నారు. ఉపాధ్యాయులు బి.సువర్ణవేణి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం సామాజిక బాధ్యత

కంబాలచెరువు: మొక్కలు నాటి పెంచడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ బి.హరిగోపాల్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శిక్షణా అకాడమీ ఏపీ మెడిసినల్ ప్లాంట్ బోర్డ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరిగోపాల్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని, ఒకరికి ఒక మొక్కను అందజేశారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయలక్ష్మి, ఏపీ మెడిసినల్ ప్లాంట్ బోర్డు అధికారులు డి.ఆదిశేషుకుమార్, బి.చిన్ని, 47వ వార్డ్ ఇన్‌చార్జ్, డి.లలిత కుమారి, ఏపీ మెడిసినల్ ప్లాంట్ బోర్డు కన్సల్టెంట్ జి.కృష్ణశ్రీ, ఉపాధ్యాయులు కె.సీతారామయ్య, ఎ.సుబ్బారావు, ఎం.విజయలక్ష్మి, సాయి కుమారి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ చింతా మౌనిక తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న డిప్యూటీ డైరెక్టర్ హరిగోపాల్

రుణం ఇప్పిస్తానని చెప్పి...

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ప్రైవేటు బ్యాంకులో లోను ఇప్పిస్తానని చెప్పి సొమ్ములు తీసుకుని, తీరా లోను గురించి అడుగుతుంటే ఏమి చేసుకుంటారో చేసుకోండి అని సమాధానం చెబుతున్నాడని ఆల్కాట్‌తోట గుడ్లవారివీధికి చెందిన కేతారాజు నాగమణి మంగళవారం టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. కేతరాజు నాగమణికి, మరి కొంత మందికి ఈఏడాది మే లో ఆల్కాట్‌తోట రంగావారి వీధికి చెందిన పెదకోట గణేష్‌కుమార్ ప్రైవేటు బ్యాంకులో లోను ఇప్పిస్తానని రూ.3వేలు ఇవ్వాలని తెలిపాడు. దీంతో నాగమణి, ఇంటి పక్కన ఆమె ఇద్దరు కలిసి రూ.6 వేలను గణేష్‌కుమార్‌కు ఫోన్‌పే చేశారు. ఇలా మరికొంత మంది వద్ద కూడా వసూలు చేశాడని, అప్పటి నుంచి కనపించకుండా తిరుగుతున్నాడని, మంగళవారం కనిపిస్తే ఇచ్చిన డబ్బులు గురించి గణేష్‌కుమార్‌ను అడిగితే ఏం చేస్తారో చేసుకోండి అంటూ సమాధానం చెపుడుతున్నాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో నాగమణి తెలిపారు. దీనిపై టుటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో నైపుణ్య గణన శిక్షణ

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ జిల్లాలో నిర్వహించనున్న నైపుణ్య గణన–2024 కోసం శిక్షణ నిర్వహించినట్టు జేసీ చిన్నరాముడు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని నైపుణ్యం యాప్ ద్వారా 15 నుంచి 59 ఏళ్ల వయసు గల వివిధ క్లస్టర్లలోని ప్రజల సమాచార సేకరణ నిర్వహించేందుకు గ్రామ సచివాలయం, వార్డ్ సచివాలయంలలోని డిజిటల్ అసిస్టెంట్లకు మండలానికి ఇద్దరు మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ అందించామని ఎస్.చిన్నరాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు, ఈఓపీఆర్‌డీలు, ఆర్‌డీ, గ్రామ, వార్డ్ సచివాలయాల సిబ్బంది, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ, తాడేపల్లి నుంచి విచ్చేసిన మాస్టర్ ట్రైనర్‌లకు 98 మంది శిక్షణ అందించామన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.